నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT
# జగిత్యాల
మంగళవారం 31 అక్టోబర్ 2023 | TUESDAY , OCTOBER 31, 2023 | JAGTIAL | పేజీలు : 12 PAGES

# వాళ్లవన్నీ కట్టుకథలే

- చెప్పడేగానీ.. చేసేదేం ఉండదు
- కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ అంధకారమే
- చీకటి కష్టాలు అవసరమా..
- ఆలోచించి ఓటేయండి
- మంత్రి కొప్పుల ఈశ్వర్
- ధర్మపురి మండలంలో ప్రజా ఆశీర్వాద యాత్ర

.. 11లో



ధర్మపురి: గాదెపల్లిలో ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు బొట్టు పెట్టి స్వాగతం పలుకుతున్న చిన్నారి




ఆదిలాబాద్‌లో 'సేవ్ కాంగ్రెస్ ఫ్రం ఆర్ఎస్ఎస్' పేరిట ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, చిత్రంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత



ర్యాలీ తీస్తున్న కాంగ్రెస్ నాయకులు

# సేవ్ కాంగ్రెస్ ఫ్రం ఆర్ఎస్ఎస్

## హస్తం పార్టీని కాపాడాలంటూ శ్రేణుల ఆందోళన బాట

- ప్యారాచూట్ నేతలకు టికెట్ల కేటాయింపుపై అసంతృప్తిజ్వాల
- ఆదిలాబాద్‌లో ఆర్ఎస్ఎస్ కార్యకర్త కంది శ్రీనివాస్‌రెడ్డికి ఇవ్వడంపై తీవ్ర నిరసన
- సభ ఏర్పాటు చేసి వేలాది మంది నాయకుల ఆగ్రహం
- టికెట్లు అమ్ముకున్నారంటూ అధిష్టానంపై ఆరోపణలు
- తాను చనిపోతే ఆర్ఎస్ఎస్ కండువా కప్పాలన్న వ్యక్తికి టికెట్ ఎలా ఇస్తారని సూటి ప్రశ్న
- అవసరమైతే రెబల్ అభ్యర్థిని బరిలోకి దింపుతామని స్పష్టీకరణ
- బోథ్ సీటు ఖరారుపై ఇచ్చోడలో వేలాది మందితో ర్యాలీ
- ఆదిలాబాద్, బోథ్ అభ్యర్థులను మార్చకపోతే రాజీనామాలు చేస్తామంటూ హెచ్చరిక

కాంగ్రెస్‌లో టికెట్ల కల్లోలం రేగుతున్నది. దశాబ్దాలుగా పార్టీ జెండాను మోసిన వారిని కాదని, ప్యారాచూట్ నాయకులకు ఇవ్వడంపై అగ్గి రాజుకున్నది. ఆదిలాబాద్‌లో ఎన్ఆర్ఐ కంది శ్రీనివాస్‌రెడ్డికి సీటు కేటాయించడంపై అట్టుడుకుతున్నది. ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఏకంగా సోమవారం ఆ జిల్లాకేంద్రంలో 'సేవ్ కాంగ్రెస్ ఫ్రం ఆర్ఎస్ఎస్' పేరిట సమావేశం నిర్వహించి, అధిష్టానం తీరుపై నిప్పులు చెరిగారు. తాను చనిపోతే ఆర్ఎస్ఎస్ కండువా కప్పాలన్న వ్యక్తికి టికెట్ ఎలా ఇచ్చారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్ జోడో యాత్రలో ప్యారాచూట్ నాయకులకు టికెట్ ఇచ్చేది లేదన్న రాహుల్‌గాంధీ, ఇప్పుడెలా కేటాయించారంటూ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధిష్టానం, రేవంత్‌రెడ్డి టికెట్లు అమ్ముకుంటే శ్రీనివాస్‌రెడ్డి కొన్నారంటూ తీవ్రంగా ఆరోపించారు. అలాంటి వ్యక్తి కోసం పని చేసే ప్రసక్తే లేదని, ఆదిలాబాద్, బోథ్ అభ్యర్థులను మార్చకపోతే పార్టీకి రాజీనామా చేస్తామని తేల్చిచెప్పారు. అధిష్టానం నుంచి అనుకూలమైన నిర్ణయం రాకపోతే మాజీ మంత్రి రామచంద్రారెడ్డి అల్లుడు సంజీవరెడ్డిని రెబల్‌గా బరిలోకి దింపుతామని స్పష్టం చేశారు. కాగా, బోథ్‌లో కూడా సీనియర్లను కాదని వన్నెల అశోక్‌కు టికెట్ ఇవ్వడంపై ఇచ్చోడలో భారీ ర్యాలీ తీసి నిరసన తెలిపారు. - ఆదిలాబాద్, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ)

.. 2లో

# బీఆర్ఎస్‌లో చేరికల జోష్

- కోరుట్ల నియోజకవర్గంలో ఖాళీ అవుతున్న కాంగ్రెస్
- సంక్షేమానికి ఆకర్షితులై నిత్యం గులాబీ గూటికి తరలివస్తున్న నాయకులు
- తాజాగా పార్టీలోకి రేగుంట గ్రామ శాఖ అధ్యక్షుడు బుచ్చిరాములు
- ఆహ్వానించిన అభ్యర్థి డా. కల్వకుంట్ల సంజయ్
- కల్లూరుకు చెందిన 100 మంది యువకులూ చేరిక
- మెట్‌పల్లి మండలంలో విస్తృత ప్రచారం

.. 12, 5లో



మెట్‌పల్లి రూరల్: చెర్లకొండాపూర్‌లో స్వాగతం పలికిన మహిళలతో బీఆర్ఎస్ అభ్యర్థి డా. సంజయ్ కల్వకుంట్ల

# గోస తీర్చిన లింక్ కెనాల్

## వరద కాలువ నుంచి కాకతీయ కాలువకు కాళేశ్వర జలాలు

- ఫ్లడ్ కెనాల్ నుంచి ఎస్సారెస్పీ మెయిన్ కెనాల్‌కు అనుసంధాన కాలువ
- ₹30 కోట్లతో మూడు కిలో మీటర్ల మేర నిర్మాణం
- ఐదు నెలల క్రితమే పనులు పూర్తి.. నీటి విడుదల సక్సెస్
- శ్రీరాంసాగర్‌లో నీటి లభ్యత లేకున్నా మూడు జిల్లాల్లో కాలువల చివరి ఆయకట్టుకు సాగునీరు
- డీ-70 నుంచి డీ-94 డిస్ట్రిబ్యూటరీ పరిధిలో రైతులకు మేలు
- చొప్పదండి, ధర్మపురి, కరీంనగర్, పెద్దపల్లి, మంథని నియోజకవర్గాలకు అదనపు ప్రయోజనం
- ఒక్క పెద్దపల్లి జిల్లాలోనే 1,82,699 ఎకరాల స్థిరీకరణకు అవకాశం
- చివరి ఆయకట్టు రైతుల్లో హర్షాతిరేకాలు

.. 6లో



వరద కాలువ లింక్ కెనాల్

# మీ ఆదరణ మరువలేను

- మీ సేవ కోసమే అహర్నిశలూ కృషిచేస్తున్న
- మున్నూరు కాపులకు అన్నిరంగాల్లో ప్రాధాన్యం ఇచ్చాం
- నాకు మరోసారి అవకాశమివ్వండి
- కాంగ్రెసోళ్లు 'ఆగ్రోస్'లో మల్టీప్లెక్స్ కట్టేందుకు ప్రయత్నించిన్రు
- నేను ప్రజల కోసం అదే స్థలంలో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయించా
- జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఎం సంజయ్‌కుమార్
- మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనం
- బీఆర్ఎస్‌కే ఓటేస్తామని కులస్తుల ఏకగ్రీవ తీర్మానం

.. 11లో



జిల్లా కేంద్రంలో మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్